

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

21 జూన్ 2025 పేజీలు : 08 శనివారం


జగన్ పాలన చీకటికాలం..

## రాష్ట్ర ప్రజలు విస్మరిస్తున్నారు



- జగన్‌కు శేష జీవితమంతా కొబ్బరి బోండాలు నరకడానికే !
- వైసీపీ పాలనలో అవినీతి, అరాచకం రాజ్యం
- రాష్ట్రాన్ని అభివృద్ధి మార్గంలో నడిపిస్తున్న మోడీ ప్రభుత్వం
- బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి భానుప్రకాశ్ రెడ్డి

02

## కాకాణితో ఆదాల ములాకత్



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ నియోజక వర్గ పరిశీలకులు ఆదాల ప్రభాకర్ రెడ్డి శుక్రవారం నెల్లూరు సెంట్రల్ జైలులో రిమాండ్‌లో ఉన్న జిల్లా వైసీపీ అధ్యక్షులు కాకాణి గోవర్ధన్‌రెడ్డిని పరామర్శించారు. ఈ సందర్భంగా కాకాణితో మాట్లాడుతూ.. పార్టీ అంతా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ములాఖత్ నేపథ్యంలో ప్రస్తుతం జిల్లాలో నెలకొన్న పార్టీ తాజా పరిస్థితులు, ఇతర అంశాలపైన కొద్దిసేపు చర్చించారు. కలిసిన వారిలో విజయ డైయిరీ చైర్మన్ రంగారెడ్డి, సీనియర్ నాయకులు స్వర్ణ వెంకయ్య, సిహెచ్ హరి బాబు యాదవ్, పాశం శ్రీనివాస్, జడ్పిటిసి సభ్యులు మల్లు సుధాకర్ రెడ్డి, కొండేటి నరసింహారావు, షేక్ ఉన్నారు.

ప్రజలకు మెరుగైన సేవలు

## అందించాలి

జిల్లా కలెక్టర్ ఆనంద్




లోపల పేజీలో

## అద్భుత ఆరోగ్య సాధనం.. నిత్య జీవన విధానం యోగా

- అంతర్జాతీయ యోగా దినోత్సవానికి సర్వం సిద్ధం
- జిల్లాలో 10 లక్షల మందితో సామూహిక యోగా కార్యక్రమాలు
- 7 వేల ప్రదేశాల్లో యోగా సాధనకు ఏర్పాట్లు





నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :

'యోగా అంటే ఆసనాలేనా.. కాదు ! యోగా అంటే శ్వాస మీద ధ్యాసేనా.. కానే కాదు ! యోగ అంటే శరీరాన్ని మనసును ఒకటిగా నిలిపి, మనపై మనకు నియంత్రణ కల్పించి, ఏకాగ్రత, ఆత్మవిశ్వాసంను పెంపొందిస్తూ.. ఉదాసీనత, ఆత్మనూన్యత, డిప్రెషన్‌లను తగ్గించే అద్భుత ఆరోగ్య సాధనం.. నిత్య జీవన విధానం..'

ప్రతి రోజూ యోగ సాధన చేస్తే శరీరానికి, మనస్సుకు ఆధ్యాత్మికంగా ఎంతో మేలుచేస్తుంది. నిత్య యవ్వనంతో మొహం తేజోమయంగా కనిపిస్తుంది. ఆసుపత్రులకు పోనవసరం లేని ఆరోగ్య భరోసా లభిస్తుంది. నిత్యం యోగా సాధన చేస్తే శక్తి, సౌష్టవం మెరుగై శరీర ధృఢత్వం పెరుగుతుంది. శరీరంలో కొవ్వు తగ్గించి, బరువు తగ్గించడంలో సహాయపడుతుంది. మానసిక ప్రశాంతత కలిగి ఒత్తిడిని గణనీయంగా తగ్గిస్తుంది. ఆరోగ్యకరమైన శ్వాస, నిశ్వాసలతో ఊపిరితిత్తుల సామర్థ్యం పెరుగుతుంది. రక్తప్రసరణ బాగా జరిగి హృదయ సంబంధిత వ్యాధుల ముప్పు తగ్గుతుంది. మానసికంగా యోగా చాలా విశేషమైన ప్రయోజనాలను అందిస్తుంది. ఓర్పు, ధైర్యం, ఆత్మవిశ్వాసం, ఏకాగ్రత పెరుగుతుంది. అదే సమయంలో ఆత్మ నూన్యతభావం, ఉదాసీనత, డిప్రెషన్ తగ్గుతుంది. ఇంతేకాకుండా ఆధ్యాత్మికంగా మానవత్వం, దయ, క్షమ వంటి విలువలు పెరుగుతాయి. ధ్యానం ద్వారా అంతర్గత శాంతి లభిస్తుంది. జీవిత తత్వం గురించి అవగాహన పెరుగుతుంది. మానసిక

మిగతా 2

## మిస్టరీగా మారిన విద్యార్థి అదృశ్యం



"కడుపు కోతతో రోదన చెందుతున్న తల్లిదండ్రులు
మూడేళ్లయినా లభ్యం కానీ ఆచూకీ !
పోలీసు ఉన్నతాధికారులు స్పందించి.. తమ బిడ్డ ఆచూకీ కనుగొనాలని వేడుకోలు"

"వారిది సైదాపురం మండలం గిద్దలూరు గ్రామం. పొట్టకూటి కోసం దేశాలు దాటి వెళ్లి కూలి పని చేసుకుంటున్న భర్త, గృహిణిగా తమ ఇద్దరు పిల్లల్ని కష్టపడి చదివించాలని, వారిని ఉన్నత స్థాయికి తీసుకురావాలని ఎంతో కష్టపడిన నాగేళ్ల జ్యోతి భాస్కర్ రెడ్డిలు వారి పెద్ద కుమారుడు అయిన సంతోష్ (17)ను 10వ తరగతి పూర్తయిన తర్వాత ఇంటర్మీడియట్ విద్యా భ్యాసం చదివించాలని నెల్లూరులోని ప్రైవేటు కళాశాలలో చేర్పించారు."

నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :

ధనలక్ష్మీపురం పరిధిలోని హాస్టల్లో ఉంచి చదివిస్తున్నారు. ఈ క్రమంలో 2022వ సంవత్సరంలో ఔటింగ్ అని వెళ్లిన సంతోష్ నేటికీ తిరిగి రాలేదు ! అదృశ్యమైన తమ కుమారుడి ఆచూకీ దొరక్క నేటికీ ఆ తల్లిదండ్రులు కడుపు కోతతో రోదన చెందుతూ కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. మూడేళ్ల నుంచి నేటికీ ఆచూకీ లభ్యం కాకపోవడం మిస్టరీగానే ఉంది. **వివరాల్లోకి వెళితే..** నాగేళ్ల సంతోష్‌రెడ్డి నెల్లూరు రూరల్ పరిధిలోని ఓ ప్రైవేటు కళాశాలలో ఇంటర్ ఫస్టియర్ చదువుతూ హాస్టల్లో ఉండేవాడు. గత 2022 ఫిబ్రవరి 4వ తేదీ ఔటింగ్ అని బయటికి వెళ్లిన సంతోష్.. తిరిగి హాస్టల్‌కి వెళ్లక, ఇంటికి వెళ్లక అదృశ్యమయ్యాడు. మూడు రోజుల తర్వాత సమాచారం అందుకున్న తల్లిదండ్రులు కాలేజీలో విచారించగా, వారు తప్పిపోయిన పరిసర ప్రాంతాల్లోని దర్గామిట్ట పోలీస్ స్టేషన్లో వారి తల్లిదండ్రులు కంప్లైంట్ చేయగా.. కేసు నమోదు చేశారు. నాటి నుండి నేటి వరకు తమ కుమారుని ఆచూకీ లభ్యం కాక, కన్నీరు మునీరుగా విలపిస్తున్నారు. శుక్రవారం నాగెళ్ల సంతోష్ తల్లి జ్యోతి దర్గామిట్ట పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రోశయ్యను కలిసి తమ కుమారుని

>> 2లో..

# జగన్ పాలన చీకటికాలం.. రాష్ట్ర ప్రజలు విస్మరిస్తున్నారు



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** జగన్మోహన్ రెడ్డి జీవితాంతం కొబ్బరి బోండాలు నరికే దానికి, పరోటా పిండి పిసికేందుకు మీ శేష జీవితం సరిపోతుందని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి భానుప్రకాశ్ రెడ్డి అన్నారు. నగరంలోని రామ్మూర్తినగర్‌లో గల బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసన విలేకరుల సమావేశానికి బీజేపీ జిల్లా అధ్యక్షులు సిపారెడ్డి వంశీధర్ రెడ్డి అధ్యక్షత వహించగా, ముఖ్యఅతిథిగా టీటీడీ బోర్డు మెంబర్, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి భానుప్రకాశ్ రెడ్డి హాజరై రాష్ట్రంలో వైసీపీ పాలనపై నిప్పులు చెరిగారు. గత ఐదేళ్ల జగన్‌మోహన్ రెడ్డి పాలన రాష్ట్రానికి చీకటి రోజులను తీసుకొచ్చిందని, ప్రజలు ఆయన నాయకత్వంపై తీవ్ర అసంతృప్తితో ఉన్నారని మండిపడ్డారు. జగన్ రెడ్డి రాజకీయ విధానాలు, నాయకత్వ లోపాలు రాష్ట్రానికి తీరని నష్టాన్ని కలిగించాయని దుయ్యబట్టారు. గత ఐదేళ్లలో జగన్ రెడ్డి పాలనలో ఆంధ్రప్రదేశ్ అవినీతి, అరాచకాలకు నిలయంగా మారిందని, ప్రజలు తమ గుండెల్లో స్థానాన్ని కోల్పోయిన నాయకుడిగా జగన్‌ను చూస్తున్నారన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలు గాలిలో కలిసిపోయాయని, అవినీతి రాజ్యమేలిందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన రాజకీయ విధానాలు ప్రజలకు అన్యాయమే చేశాయని, ప్రజలు ఆయన నాయకత్వాన్ని పూర్తిగా విస్మరిస్తున్నారన్నారు. పోలీసులను రాజకీయ సేవకులుగా మార్చేశారని, ప్రజలకు కాకుండా అధికార పార్టీకి సేవ చేసే ధోరణి పెరిగిందన్నారు. ఇది సాధారణ ప్రజలకు భయాన్ని కలిగిస్తూ, రౌడీ మనస్తత్వాలను పెంచుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. శాంతిభద్రతలకు చెడు దారిన పడ్డాయని, చేసిన ప్రచారాలు రాష్ట్ర స్థిరత్వాన్ని దెబ్బతీశాయని చెప్పారు. జగన్ చుట్టూ ఉన్న నమ్మిన నేతలు, అధికారులు దూరమవుతున్నారు. రాజకీయ పరిణామాల్లో ఆయన ఒంటరిగా పోరాడుతున్నట్టు కనిపిస్తోందన్నారు. ఇది పార్టీ బలహీనతకు దారి తీస్తుందని అభిప్రాయపడ్డారు. గతంలో జరిగిన శాంతి భద్రతలను కలవరపెట్టే చర్యలు రాజకీయ ప్రయోజనాల కోసం ప్రత్యేకంగా ప్లాన్ చేసినట్లు స్పష్టమవుతోందని, ప్రజలలో అనిశ్చితి, ఆందోళనలు పెరిగాయని, ఆంధ్రప్రదేశ్ శాంతిని దెబ్బతీసిందని ఆయన విమర్శించారు. నరేంద్ర మోడీ నేతృత్వంలోని భారతీయ జనతా పార్టీ (బీజేపీ), తమ కూటమి ఆంధ్రప్రదేశ్‌లో అభివృద్ధి, శాంతిని తీసుకురావడానికి కట్టుబడి ఉన్నాయని స్పష్టం చేశారు. కేంద్ర పాల క శాఖతో సమన్వయంగా పనిచేస్తూ, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి మార్గంలో ఉందని, రూరల్, పోర్ట్, రోడ్డు కనెక్టివిటీ సహా మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నా మన్నారు. గ్రామీణ ప్రాంతాలు అందుబాటులోకి రావడం, పోర్టుల అభివృద్ధి, పరిశ్రమల ప్రోత్సాహం ద్వారా పెద్ద సంఖ్యలో ప్రజలకు ఉపాధి సృష్టిస్తామని ఆయన హామీ ఇచ్చారు. రౌడీ సాంస్కృతికి, అంతిమంగా చరమగీతం పాడతామని, చట్టాన్ని గట్టిగా అమలు చేయడం ద్వారా ఎవరూ చట్టాన్ని చేతుల్లోకి తీసుకోకుండా చూస్తామని హెచ్చరించారు. జగన్ రెడ్డి, వైసీపీ పార్టీలో ఉన్న అనేక అనుమానాస్పద వ్యవహారాలపై సంబంధిత అధికారులతో సహా అడుగడుగునా సక్రమ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ఆయన స్పష్టం చేశారు. వెలుగులోకి తీసుకురావాల్సిన అంశాలు ప్రజల ముందు ఉంచుతామన్నారు. జగన్ రెడ్డి తన విధానాలను సరిదిద్దుకోకపోతే రాజకీయంగా వైఫల్యం ఎదుర్కొంటారని, ప్రభుత్వం ప్రజల మద్దతుతో అభివృద్ధి పనులకు శ్రద్ధ చూపుతుందని, చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ వంటి అనుభవజ్ఞుల సహకారంతో రాష్ట్రం నూతన శిఖరాలను అధిరోహిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు నరసింహానాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శిలు యారబోలు రాజేష్, యశ్వంత్ సింగ్, జిల్లా కార్యదర్శి చిలక ప్రవీణ్ కుమార్, నెల్లూరు రూరల్ కన్వీనర్ మండ్ల ఈశ్వరయ్య, ఓబీసీ మోర్చా జోనల్ ఇంచార్జ్ ముక్కు రాధాకృష్ణ గౌడ్, ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు ప్రసాద్, మండల అధ్యక్షులు మింగా కిరణ్, మదన్ సాయిరెడ్డి, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ ముని సురేష్, బీజేపీ సీనియర్ నాయకులు హరినాథ్ రెడ్డి, నారాయణ, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## అద్భుత ఆరోగ్య సాధనం..
## నిత్య జీవన విధానం యోగా

*(మొదటి పేజీ తరువాయి)*

భావోద్వేగాలను నియంత్రిస్తుంది. యోగా చేయడం వల్ల శరీరంలో కార్టిసాల్ అనే ఒత్తిడి హార్మోన్ స్థాయిలు తగ్గుతాయి. నిత్యం యోగా చేస్తూ ఉన్నప్పుడు మనం మన శరీరాన్ని, మనసును వివరంగా తెలుసుకుంటాము. ఇది మనలో స్వీయ విశ్వాసాన్ని పెంపొందిస్తుంది. దాంతో ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. యోగా వల్ల శరీరంలో 'సెరోటొనిన్' అనే హ్యాపీ హార్మోన్ విడుదల అవుతుంది. దీనివల్ల డిప్రెషన్, మానసిక అలసట తగ్గుతుంది. ధ్యానం, శ్వాస అభ్యాసాల ద్వారా మనం మనసుపై నియంత్రణ సాధించగలగడం సాధ్యమవుతుంది. ఇది కోపం, అసహనం లాంటి ప్రతికూల భావాలపై నియంత్రణను పెంచుతుంది.

**జిల్లాలో సామూహిక యోగాకు ఏర్పాట్లు పూర్తి :**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని అత్యంత ఘనంగా నిర్వహించేందుకు కలెక్టర్ ఆనంద్ ఆధ్వర్యంలో జిల్లాలో అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. యోగాను ప్రతిఒక్కరి జీవితంలో ఒక దినచర్యగా మార్చాలన్నదే ప్రధాన లక్ష్యంగా గత నెల రోజులపాటు జిల్లాఅంతటా యోగాంధ్ర కార్యక్రమాలు ముమ్మరంగా నిర్వహించారు. పర్యాటక కేంద్రాల్లో మెగా యోగా కార్యక్రమాలు నిర్వహించారు. యోగా గురువులను ఎంపిక చేసి శిక్షణ ఇచ్చారు. శనివారం జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవంలో విశాఖ పట్టణంలో ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు, ప్రముఖులు పాల్గొంటుం డగా, జిల్లాలో సుమారు 10 లక్షల మంది 7 వేల ప్రదేశాల్లో సామూహిక యోగాలో పాల్గొనేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు జిల్లా యంత్రాంగం సమన్వయంతో పనిచేస్తుంది.

## మిస్టరీగా మారిన విద్యార్థి అదృశ్యం

*(మొదటి పేజీ తరువాయి)*

ఆచూకీ కనుగొనాలని రోదన చెందుతూ సహాయం అర్థించారు. అదేవిధంగా పోలీస్ ఉన్నతాధికారులు స్పందించి తమ కుమారుడి ఆచూకీ కనుగొని తమకు అప్పగించాలని ఆమె వేడుకున్నారు.

# ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

### కలెక్టర్ ఆనంద్



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** ప్రజలకు మెరుగైన సేవలందించి రెవెన్యూ వ్యవస్థ ప్రతిష్టను ఇనుమడింపజేయాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ రెవెన్యూ ఉద్యోగులకు పిలుపునిచ్చారు. శుక్రవారం ఉదయం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో జిల్లా రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రెవెన్యూ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆనంద్ మాట్లాడుతూ దశాబ్దాలుగా ప్రజలతో నేరుగా సత్సంబంధాలు కలిగిన ఏకైక శాఖ రెవెన్యూశాఖ అని, ఉద్యోగులందరూ బాధ్యతగా పనిచేసి రెవెన్యూశాఖకు మంచి పేరు తీసుకురావాలన్నారు. రెవెన్యూశాఖలో వస్తున్న ఆధునిక టెక్నాలజీని వినియోగించుకుని ప్రజలకు రెవెన్యూ సేవలను మరింత వేగంగా అందించాలని సూచించారు. రెవెన్యూ అసోసియేషన్‌కు ఒక గెస్ట్‌హౌస్‌ను ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టినట్లు చెప్పారు. వచ్చే నెలలో 11, 12, 13 తేదీల్లో రెవెన్యూ స్పోర్ట్స్ నిర్వహించేందుకు కృషి చేస్తామన్నారు. జాయింట్ కలెక్టర్ కార్తీక్ మాట్లాడుతూ.. మనిషి పుట్టినప్పటి నుంచి మరణించే వరకు కూడా మానవ జీవితంలో సేవలందించే శాఖ రెవెన్యూశాఖ అని, ఈ శాఖలో పనిచేయడం గర్వంగా వుందన్నారు. పలు రకాల సర్టిఫికెట్లను జారీ చేయడంలో రెవెన్యూశాఖ కీలకపాత్ర పోషిస్తుందని, అన్ని ఉత్తర్వులు ఈ–ఆఫీసు ద్వారా నిర్వహిస్తున్నామని, ఈ వ్యవస్థను మండలస్థాయి వరకు తీసుకెళ్లేలా కృషి చేయాలన్నారు. ప్రభుత్వ పథకాల అమలులో రెవెన్యూ ఉద్యోగుల పాత్ర చాలా కీలకమని, ప్రజలతో మమేకమవుతూ నాణ్యమైన సేవలను పారదర్శకంగా అందించాలని పిలుపునిచ్చారు. అనంతరం రెవెన్యూ అంశాలపై పూర్తి సమాచారంతో తయారుచేసిన రెవెన్యూ అకాడమీ వెబ్‌సైట్‌ను కలెక్టర్ ఆవిష్కరించారు. రెవెన్యూ శాఖలో విశిష్ట సేవలందించిన పలువురు ఉద్యోగులను ఘనంగా సత్కరించారు. రెవెన్యూ డే సందర్భంగా నాలుగు దశాబ్దాలుగా కలెక్టరేట్ పాత్రికేయుడిగా పనిచేస్తున్న వేలమూరు శ్రీధర్‌ను కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఉదయభాస్కర్‌రావు, కలెక్టరేట్ ఏవో విజయకుమార్, జిల్లా రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అల్లంపాటి పెంచలరెడ్డి, అసోసియేట్ ప్రెసిడెంట్ మురళి, సెక్రటరీ డానియేల్ పీటర్ తదితరులు పాల్గొన్నారు.

### 9వ వార్షిక శిక్షణ శిబిరానికి

# హాజరైన ఎన్‌సీసీ క్యాడేట్లు



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** విద్యానగర్లోని ఎన్‌బీకేఆర్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీలో ఈనెల 20 నుండి 29వ తేదీ వరకు 10 రోజులపాటు నేవల్ ఎన్సీ సీ 9వ వార్షిక శిక్షణా శిబిరం శుక్రవారం ప్రారంభమైంది. ఈ శిబిరానికి నెల్లూరు, తిరుపతి, కడప, గుంటూరు, ప్రకాశం, అనంతపురం జిల్లాల నుంచి 600 మంది ఎన్సీసీ క్యాడెట్లు హాజరయ్యారు. ఈ శిక్షణ శిబిరంలో క్యాడెట్లకు నేవల్ ఓరియంటేషన్, నేవల్ కమ్యూనికేషన్, సీమెన్షిప్, సెమాఫోర్, డ్రిల్, ఫైరింగ్, పరేడ్ ఫార్మాలి టీస్, లీడర్షిప్, వ్యక్తిత్వ వికాసం, జాతీయ సమైక్యత, సామాజిక చైతన్య ర్యాలీలపై సమగ్ర అవగాహన కల్పిం చనున్నారు. శిబిరానికి అవసరమైన అన్ని వసతులను అందించినందుకు ఎన్బికెఆర్ సంస్థ కరస్పాండెంట్ రాంకుమార్‌కు శిబిరాధికారి లెఫ్టినెంట్ కమాండర్ గణేష్ గౌడంగవే ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కాలేజ్లో ఫైరింగ్ రేంజ్, అబ్సటెకిల్ ట్రైనింగ్ సౌకర్యాలు వంటి ప్రత్యేకమైన వసతులు ఉండడం విశేషం. ఇటువంటి వసతులు ఇతర కళాశాలల్లో లభించవు. ఈ సంస్థ నుండే గత మూడేళ్లు వరుసగా ముగ్గురు ఆర్డిసి (రిపబ్లిక్ డే కాంటిజెంట్) క్యాడెట్లు ఎంపిక కావడం గర్వకారణం. గత నాలుగేళ్లుగా ఎన్బికెఆర్ క్యాంపస్లో శిక్షణా శిబిరాలను విజయవంతంగా నిర్వహించేందుకు మద్దతు ఇస్తున్న డైరెక్టర్, కరస్పాండెంట్‌కు 10(ఏ) నేవల్ యూనిట్ ఎన్‌సీసీ లెఫ్టినెంట్ కమాండర్ గణేష్ గౌడంగవే కృతజ్ఞతలు తెలిపారు. ఈ శిబిరానికి సబ్ లెఫ్టినెంట్ డాక్టర్ వి.మల్లికార్జునరెడ్డి క్యాంప్ అడ్జుటెంట్‌గా నియమించబడ్డారు. శిబిరానికి హాజరు కాబడ్డ విద్యార్థులకు క్యాంపునకు సంభందించిన వివరాలను, సూచనలను, విధి విధానాలను వివరించారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ వి.విజయ్‌కుమార్‌రెడ్డి మట్లాడుతూ.. ఇలాంటి కార్యక్రమాలు తమ కళాశాలలో నిర్వహించడం సంతోషకరమైన విషయమని, అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని, తమ కళాశాల క్యాంపస్‌లో 600 మంది విద్యార్థులతో యోగా ప్రదర్శన నిర్వహించనున్నట్లు తెలియజేశారు. కార్యక్రమంలో వివిధ పాఠశాలల, కళాశాలల అసోసియేట్ ఎన్‌సిసి అధికారులు, పీఐ స్టాఫ్ ఎన్సిసి క్యాడేట్లు పాల్గొన్నారు.

## పూడికతీత పనులను ప్రణాళికాబద్ధంగా చేపట్టండి : కమిషనర్

**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** నగర పాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజన్లలో జరుగుతున్న డ్రైన్ కాలువల పూడికతీత పనులను ప్రణాళికాబద్ధంగా చేపట్టి, సిల్ట్ ఎత్తివేత క్రమం తప్పకుండా చేపట్టాలని శానిటేషన్ విభాగం సిబ్బందిని కమిషనర్ ఆదేశించారు. పారిశుద్ధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా స్థానిక 54వ డివిజన్ జనార్ధన్ రెడ్డి కాలనీ పరిసర ప్రాంతాలలో జరుగుతున్న డ్రైన్ కాలువల పూడికతీత, సిల్ట్ ఎత్తివేత పనులను కమిషనర్ శుక్రవారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా డివిజన్ పరిధిలో జరుగుతున్న వివిధ ఇంజనీరింగ్ సివిల్ వర్క్‌ల నిర్మాణ ప్రగతిని కమిషనర్ పరిశీలించి కాంట్రాక్టర్లకు వివిధ సూచనలు జారీ చేశారు. నిర్మాణ పనులను నాణ్యతతో నిర్దేశించిన సమయంలోపు పూర్తయ్యేలా ఇంజనీరింగ్ విభాగం అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని కమిషనర్ ఆదేశించారు. అనంతరం శనివారం నెల్లూరు ఏసీ సుబ్బారెడ్డి క్రీడా ప్రాంగణంలో జరగనున్న యోగాంధ్ర కార్యక్రమం నిర్వహణకు సంబంధించిన ముందస్తు ఏర్పాట్లను జాయింట్ కలెక్టర్ కార్తీక్, ఆర్డిఓ అనూష లతో కలిసి కమిషనర్ పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగరపాలక సంస్థ శానిటేషన్ విభాగం, ఇంజనీరింగ్ విభాగం, టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు, వార్డు సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.



## తలసేమియా బాధిత చిన్నారులకు రెడ్‌క్రాస్ అందిస్తున్న సేవలు భేష్



### టీడీపీ పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు

**కావలి, మేజర్‌న్యూస్ :** తలసేమియా బాధిత చిన్నారులకు రెడ్ క్రాస్ అందిస్తున్న సేవలు అపూర్వమని పట్టణ టీడీపీ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు ప్రశంచించారు. శుక్రవారం ఆయన కావలి రెడ్‌క్రాస్ తలసేమియా డే కేర్ సెంటర్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన అక్కడ రక్తం ఎక్కించుకుంటున్న తలసేమియా బాధిత చిన్నారులను, వారి తల్లిదండ్రులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం ఆయన తలసేమియా కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ పామూరు శ్రీధర్, డాక్టర్ టి.రమ్యలతో సమావేశమయ్యి, కేంద్రంలో చిన్నారులకు అందిస్తున్న సేవల గురించి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తలసేమియా, సికిల్ సెల్, హేమోఫిలియా బాధితులకు వ్యాధి నిర్ధారణ పరీక్షలు, రక్తమార్పిడి, మందులు, పౌష్టిక ఆహారం దాతల సహకారంతో ఉచితంగా అందించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ మహోన్నత సేవకార్యక్రమానికి తనవంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి చేతుల మీదుగా ప్రారంభించిన ఈ కేంద్రం సేవలు విస్తృతమౌతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం రక్తమార్పిడి చేయించుకున్న చిన్నారులకు మందులు, పౌష్టిక ఆహారం అందించారు. తలసేమియా ఆసుపత్రి నిర్వహణకు విరాళం అందించిన విశ్రాంత విద్యుత్ శాఖ ఏడీఈ విశ్రాంత విద్యుత్ శాఖ ఏడిఈ ఎం.మధుసూదనరావు తలసేమియా డే కేర్ సెంటర్‌లో చికిత్స పొందుతున్న చిన్నారుల మందులు, పౌష్టిక ఆహారవితరణకు 10వేల రూపాయల విరాళం వైద్యాధికారి డాక్టర్ పామూరు శ్రీధర్‌కు అందించారు. ఈ కార్యక్రమంలో కావలి రెడ్‌క్రాస్ చైర్మన్ డి.రవిప్రకాష్, కోశాధికారి ఆరికట్ల మధుసూదనరావు, కార్యదర్శి బిఎస్ ప్రసాద్, ఆర్థిక కమిటీ సభ్యులు పి.కొండలరావు, తలసేమియా కమిటీ సభ్యులు కల్లయ్య, సిబ్బంది శేషమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కంచల రామయ్యకు నివాళి : కంచర్ల



**కావలి, మేజర్‌న్యూస్ :** ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల అధినేత కంచర్ల రామయ్య విద్యుత్‌తోపాటు అక్షరమే ఆయుధంగా నిబద్ధతతో నీతినీతిగా పాత్రికేయులుగా వివిధ హోదాల్లో పనిచేసి ఉద్యోగ విరమణ అనంతరం విద్యుత్ తోనే సమాజం అభివృద్ధి అని భావించి కందుకూరు పట్టణం నందు ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల స్థాపించి ఎంతో మంది విద్యార్థిని, విద్యార్థులకు విద్యాబోధన అందించిన మహనీయుడు కంచర్ల రామయ్య అని జనతా పార్టీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కంచర్ల మురళీకృష్ణ నాయుడు తెలిపాడు. శుక్రవారం వారికి ఘనంగా నివాళులు అర్పించారు. తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తమ కుమారుడు కంచర్ల శ్రీకాంత్ విజయం సాధించడంలో కీలక పాత్ర పోషించినట్లు తెలిపారు. అంతేకాకుండా నా కళలను శ్రీకాంత్ విజయవంతంగా ముందుకు తీసుకుపోతున్నారని, పలు సందర్భాల్లో తను చెప్పడం జరిగిందని, వీరి మరణం వారి కుటుంబానికే కాకుండా వ్యక్తిగతంగా మాకు తీరని లోటు అని ఆ మహనీయుని పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని కంచర్ల మురళీకృష్ణ నాయుడు భగవంతుని ప్రార్థించారు.

## వింజమూరు తెలుగుదేశం మండల కన్వీనర్‌గా గూడా



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు మండల తెలుగుదేశం కన్వీనర్‌గా గూడా నర్సారెడ్డి పేరును మండల నాయకత్వం ఏకగ్రీవంగా ఆమోదించడంతో గురువారం తెలుగు దేశం పార్టీ ప్రధాన కార్యాలయంలో జరిగిన మండల కమిటీ ఎన్నికలలో పరిశీలకులు రవిచంద్ర ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్ అధ్యక్షతన కమిటీ సమక్షంలో ఏకగ్రీవంగా గూడా నర్సారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆయన పేరును కమిటీ తీర్మానం చేసి అధిష్టానానికి పంపించడం జరిగింది. అధిష్టానం ఆమోదం తర్వాత అధికారికంగా ప్రకటించడం జరుగుతుందని మండల పార్టీ కార్యాలయం తెలిపింది. అలాగే మండల ప్రధాన కార్యదర్శిగా చల్లా శ్రీనివాసులు యాదవ్ మంచాల శ్రీనివాస్ నాయుడు పేర్లను మండల నాయకత్వం ఆమోదించింది. వీరి పేర్లు కూడా అధిష్టానం ఆమోదించడంతో ఏకగ్రీవంగా ఎన్నికయ్యే అవకాశం ఉంది. ఈ సందర్భంగా పలువురు తెలుగుదేశం నాయకులు కూడాను ఘనంగా సన్మానించారు. తమ అభినందనలను తెలియజేశారు.

## మండల సర్వసభ్య సమావేశం వాయిదా

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** స్థానిక స్త్రీశక్తి భవనంలో శుక్రవారం జరగాల్సిన మండల సర్వసభ్య సమావేశం కోరం లేక వాయిదా వేసినట్లు ఎంపీడీవో అప్పాజీ పేర్కొన్నారు. సమావేశానికి ప్రజాప్రతినిధులు, సభ్యులు హాజరు కాకపోవడంతో వాయిదా వేశామన్నారు. కాగా సమావేశానికి హాజరైన వివిధ శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది వెనుతిరగాల్సిన దుస్థితి నెలకొంది.

## ఘనంగా రెవెన్యూ దినోత్సవం



**రాపూరు, మేజర్‌న్యూస్ :** రెవెన్యూ దినోత్సవం సందర్భంగా శుక్రవారం రాపూరు మండల కార్యాలయం వద్ద ఘనంగా వేడుకలు నిర్వహించారు. మండల తహసీల్దార్ లక్ష్మినరసింహ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. రెవెన్యూ వ్యవస్థ ప్రజలకు అందించే సేవల ప్రాముఖ్యతను ఈ సందర్భంగా వక్తలు వివరించారు. భూమి రికార్డుల నిర్వహణ, పన్నుల వసూలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో రెవెన్యూ సిబ్బంది పాత్ర కీలకమని ఈ సందర్భంగా వక్తలు గుర్తు చేశారు. ఈ కార్యక్రమం రెవెన్యూ సిబ్బందికి ఆత్మీయ కలయికకు వేదికగా నిలిచింది, వారి సేవలను గుర్తించి అభినందించారు. ఈ వేడుకల్లో డిప్యూటీ తహసీల్దార్ అశోక్, ఆర్ఐ రవితేజతోపాటు మండలంలోని పలు గ్రామాల గ్రామ రెవెన్యూ అధికారులు, గ్రామ రెవెన్యూ సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మన్నవ రవిచంద్రకుసత్కారం : ఎమ్మెల్యే కాకర్ల



**కావలి, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లా పార్లమెంట్ తెలుగు తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు మనవ రవిచంద్ర ఉదయగిరి నియోజకవర్గం వింజమూరు మండల కమిటీ అబ్జర్వర్‌గా నియమించారు. ఉదయగిరి నియోజకవర్గంలో జరుగుతున్న ఈ కార్యక్రమానికి హాజరైన మన్నవ రవిచంద్రను ఉదయగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మన్నవ రవిచంద్రను శాలువాతో సత్కరించి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం మన్నవ రవిచంద్ర ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌ని శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే కాకర్ల మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం రోజునుండి ఇప్పటివరకు తెలుగుదేశం పార్టీలో క్రమశిక్షణ కలిగిన వారిలో మన్నవ రవిచంద్ర ఒకరిని వారు సగర్వంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నరేంద్ర మోదీకి 11 ఏళ్ళ పాలన పూర్తి



**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** వెంకటాచలం మండల బీజేపీ కార్యాలయంలో ప్రధాని నరేంద్ర మోదీ 11 ఏళ్ళ పరిపాలన పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. మండలాధ్యక్షులు అసనాపురం శ్రీనివాసులు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి కన్వీనర్ రవీందర్ రెడ్డి, సీనియర్ నేత కుంచి శ్రీనివాసులు యాదవ్ ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ప్రభుత్వ ఆసుపత్రిలో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు సంకల్పం తీసుకున్నారు. మోదీ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి పథకాలను ప్రజలకు చేరవేయాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేటి యోగా దినోత్సవాన్ని విజయవంతం చేద్దాం



- యోగా ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాలి
- తెలుగుగంగ, సోమశిల పర్యవేక్షక ఇంజనీర్లు
- నల్ల రాధాకృష్ణారెడ్డి, బీవీ రమణారెడ్డి



**నెల్లూరు/వేదాయపాళెం, మేజర్‌న్యూస్ :** ఆరోగ్యకర, స్వేచ్ఛాయుత సమాజాభివృద్ధి లక్ష్యంతో విశాఖపట్నంలో శనివారం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నెల్లూరు/వేదాయపాళెం ప్రతిష్ఠాత్మకంగానూ అత్యంత భారీ ఎత్తున చేపడుతున్న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని విజయవంతం చేయాలని తెలుగుగంగ.. సోమశిల సర్కిల్ విభాగాలకు చెందిన పర్యవేక్షక ఇంజనీర్లు నల్ల రాధాకృష్ణారెడ్డి.. బీవీ రమణారెడ్డిలు పిలుపునిచ్చారు. శుక్రవారం వారు సంయుక్తంగా విడుదల చేసిన ప్రకటనలోని వివరాలిలా ఉన్నాయి. యోగా ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాలన్న భారత ప్రధాని నరేంద్రమోదీ ఆకాంక్ష మేరకు సత్సంకల్పంతో ముందడుగు వేసిన ఏపీ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో విశాఖపట్నం కేంద్రంలో శనివారం ప్రధానమంత్రి నరేంద్రమోదీ ముఖ్యఅతిథిగా విచ్చేయనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని భారీ ఎత్తున చేపట్టి యోగా విశిష్టతను ప్రపంచానికి చాటడంతోపాటు యావత్ భారతదేశంలోనే ఆంధ్రప్రదేశ్ కీర్తిని మొదటి స్థానంలో నిలిపేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు,విద్యార్థులు, ప్రజలను భాగస్వాములను చేస్తుండటం శుభపరిణామమన్నారు. రాష్ట్రప్రభుత్వ ఆదేశానుసారం తెలుగుగంగ.. సోమశిల సర్కిల్ విభాగాల పరిధిలోని అధికారులు, సిబ్బందికి యోగాపై తర్ఫీదునివ్వడం జరిగిందన్నారు. ప్రతిరోజు క్రమం తప్పకుండా యోగా చేయడం వల్ల మెరుగైన జీవనానికి దోహదపడుతుందన్నారు. ఆరోగ్యకర జీవన విధానానికి యోగా సాధన మంచి ఔషధంగా దోహదపడుతుందన్నారు. యోగాసనాలను వేయడం వల్ల అనారోగ్య, శారీరక, మానసిక రుగ్మతలు దూరం కావడంతోపాటు ప్రశాంతత, సంతోషం లభిస్తుందన్నారు. మే 21 నుంచి జూన్ 21 వరకు నెలరోజులపాటు యోగా మాసంగా పాటించి అన్ని ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలలో పనిచేసే వివిధ స్థాయిల ఉద్యోగుల తొ పాటు ప్రజలకు అవగాహన కల్పించేందుకు జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం పట్ల ధన్యవాదాలు తెలిపారు.

# అంగరంగ వైభవంగా మానసాదేవి బ్రహ్మోత్సవాలు

**వరికుంటపాడు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లాకు 130 కిలోమీటర్ల దూరంలో వరికుంటపాడు మండలం తూర్పు రొంపిదొడ్ల గ్రామంలో వెలసిన టువంటి శ్రీ మానసాదేవి అమ్మవారి 11వ వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఈ ఉత్సవాలు చల్లా వంశస్థులు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఈ ఉత్సవాలను చూసేందుకు నాలుగు రాష్ట్రాల లో వ్యాపారాల కోసం వెళ్ళినటువంటి చల్లా వంశస్థులు అందరూ అక్కడకు చేరుకొని బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను దగ్గరుండి నిర్వహిస్తున్నారు. కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా సంతానం లేని వారికి సంతానం కల్పించే సంతానలక్ష్మి గా మానసాదేవి అమ్మవారిపై అక్కడి ప్రజలకు ఎంతో నమ్మకం ప్రతి ఏటా వెంగమాంబ బ్రహ్మోత్సవాలు అయిపోయిన మరుసటి రోజు నుంచి మానసాదేవి బ్రహ్మోత్సవాలను మూడు రోజులపాటు వైభవంగా నిర్వహిస్తారు. ఉదయం నుంచి ప్రత్యేక పూజలు నిర్వహించి వచ్చినటువంటి భక్తులందరికీ తీర్థప్రసాదాలను పంచిపెట్టారు. గణపతి పూజ, పుణ్యాహవాచనం, నవగ్రహ మండపారాధన, మూల విరాట్కు, ఉత్సవమూర్తులకు నవగ్రహాలకు మహా స్నాపనము, పంచామృతాభిషేకం, మంగళ హారతి, తీర్థ ప్రసాదాలు వంటి తదితర ప్రత్యేక పూజలు నిర్వహించి వచ్చిన భక్తులకు ఆలయ అర్చకులు గోత్రనామాలతో పూజలు నిర్వహించారు. ఆలయాన్ని పలు రకాల విద్యుత్ దీపాలంకరణలతోను పలు రకాల పుష్పాలతోనూ సుందరంగా అలంకరించారు. ఆలయం వద్దకు వచ్చిన భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో చల్లా వంశస్థులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# టీడీపీ అధ్యక్షులు నీలం, జనరల్ సెక్రెటరీ మాచిరెడ్డి



- సంస్థాగత ఎన్నికల్లో ఏకగ్రీవం
- హర్షం వ్యక్తం చేసిన తెలుగు తమ్ముళ్లు

**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** మండల తెలుగుదేశం పార్టీ విస్తృతస్థాయి సమావేశం శుక్రవారం ముత్తుకూరులో జరిగింది. ఈ సందర్భంగా సంస్థాగత ఎన్నికల ప్రక్రియను పార్టీ నిర్వహించింది. ఈ నేపథ్యంలో మండల పార్టీ అధ్యక్షులుగా నీలం మల్లికార్జున్ యాదవ్, ప్రధాన కార్యదర్శిగా మాచిరెడ్డి శ్రీధర్‌రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సర్వేపల్లి నియోజకవర్గ పరిశీలకులు పెంచలయ్య, మండల పార్టీ పరిశీలకులు చెంచురామయ్య సమక్షంలో ఎన్నికలు నిర్వహించగా ఏకగ్రీవ ఆమోదంతో ఇరువురు పదవులు చేపట్టారు. పార్టీ సీనియర్ నాయకులు రమేష్ కుమార్, సాగునీటి సంఘాల అధ్యక్షులు విష్ణువర్ధన్ రావు, రామ్మోహన్ రెడ్డి, మాజీ ఎంపీపీ దీనయ్య, బీసీ నాయకులు రాగాల శివకృష్ణ, దండు శ్రీనివాసులు, తిన్నెలపూడి సిద్ధు, పట్టణ అధ్యక్షులు బొలిగర్ల శ్రీనివాస్ యాదవ్, పైనపురం సర్పంచ్ విజయ్ కుమార్, కార్యకర్తలు హాజరయ్యారు. అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి పదవులు చేపట్టిన ఇద్దరిని పార్టీ నాయకత్వం అభినందించి సన్మానం చేసింది. అనంతరం పార్టీ అధ్యక్షులు నీలం మాట్లాడారు. సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, సమన్వయకర్త రాజగోపాల్‌రెడ్డి సహకారంతో పాటు పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తల ఆశీస్సులతో అధ్యక్ష బాధ్యతలు తీసుకున్నామ న్నారు. ఎలాంటి విపక్ష లేకుండా పార్టీని మరింతగా బలోపేతం చేస్తామని ప్రతి ఒక్కరిని కలుపుకుంటూ ముందుకు వెళ్తామని పార్టీ అధ్యక్షులు పేర్కొన్నారు. కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా సమాచారం ఇస్తే ముందంజలో ఉంటామని తెలియజేశారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు సతీష్, ముత్యం గౌడ్, అక్కయ్య గారి ఏడుకొండలు, ఎల్లం గారివెల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రెవెన్యూ దినోత్సవం



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం ఘనంగా రెవెన్యూ దినోత్సవం తహసిల్దార్ ఎల్.రామ్మోహన్ నేతృత్వంలో నిర్వహించారు. ముందుగా తాసిల్దార్ రెవెన్యూ దినోత్సవం ఆవశ్యకతను ప్రజలకు వివరించారు. ప్రతి సంవత్సరం జూన్ 20వ తేదీన రెవెన్యూ దినోత్సవం నిర్వహించడం జరుగుతుందన్నారు. రెవెన్యూ దినోత్సవంలో ప్రజలతో మమేకమై రెవిన్యూ రికార్డుల ప్రదర్శన రెవెన్యూ సేవలపై అవగాహన కల్పించడం ముఖ్య ఉద్దేశం అన్నారు. రెవెన్యూ శాఖ ప్రజలకు అందిస్తున్న సేవలు భూ వ్యవహారాలు వివిధ ప్రయోజనాల కోసం అందించే ధ్రువీకరణ పత్రాలు నీటి పన్నుతో సహా పలు అంశాలపై ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఈ ఆర్వో మురళి రెవిన్యూ అధికారులు వీఆర్వోలు వీఆర్ఏలు ప్రజలు పాల్గొన్నారు.

# తహసిల్దార్ కార్యాలయంలో రెవిన్యూ డే



**బోగోలు, మేజర్‌న్యూస్ :** బోగోలు మండలం తహసిల్దార్ కార్యాలయంలో శుక్రవారం రెవిన్యూ డేను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ వ్యవస్థ ఔనత్యాన్ని వివరిస్తూ, రెవిన్యూ శాఖ ద్వారా ప్రజలకు అందే వివిధ రకాల సేవలు గురించి ప్రజలకు అవగాహన కల్పించడం తోపాటు రెవెన్యూ శాఖలో సేవలందించి పదవి విరమణ చేసిన గ్రామ రెవెన్యూ అధికారి తిరగాబతిన మాల్యాద్రి వారిని సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి తహసిల్దార్ సానా శ్రీనివాసులరెడ్డి అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథులుగా జిల్లా సర్వే అధికారి వై.నాగశేఖర్, డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే కావలి, ఆర్.శ్రీనివాస రావు, డిప్యూటీ తహసిల్దార్ భరత్, కార్యాలపు సిబ్బంది గ్రామ రెవెన్యూ అధికారులు సర్వే శాఖ వారు, గ్రామ రెవెన్యూ సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

**వేణుగోపాల స్వామి ఆలయంలో..**

# ద్వితీయ వార్షికోత్సవ వేడుకలు



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** కృష్ణపట్నం గ్రామంలోని వేణుగోపాల స్వామి ఆలయం నందు శుక్రవారం ద్వితీయ వార్షికోత్సవం వేడుకలు ఘనంగా జరిపారు. దేవదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో ఇక్కడ విగ్రహ ప్రతిష్ట తోపాటు మహా కుంభాభిషేకం జరిగి రెండు సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని జరిపింది. విశేష పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. విచ్చేసిన భక్తులకు ఆలయ అధికారులు అన్నదానం చేశారు. స్థానిక భక్తులే కాకుండా ఇతర ప్రాంతాలకు చెందిన భక్తులు కూడా ఈ కార్యక్రమానికి హాజరు కావడం జరిగింది. కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# వింజమూరును ఆదర్శంగా అందంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు మేజర్ పంచాయతీ ను ఆదర్శంగా అందంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తానని వింజమూరు మేజర్ పంచాయతీ కార్యదర్శిగా శుక్రవారం బాధ్యతలను స్వీకరించిన కొప్పోలు రామారావు పేర్కొన్నారు. ఈయన సింగరాయకొండ మూలగుంటపాడు పంచాయతీ కార్యదర్శి గా పనిచేస్తూ వింజమూరు పంచాయతీకి బదిలీపై వచ్చారు. ముందుగా కార్యదర్శి రామారావు ఎంపీడీవో శ్రీనివాసరెడ్డిని సర్పంచ్ నల్లగొండ సృజనను కలసి అనంతరం ఈవోపిఆర్‌డి పంచాయితీ ఇన్‌చార్జ్ కార్యదర్శి గోపి శ్రీనివాస్ వద్దనుండి కార్యదర్శి బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పంచాయతీ పరిధిలో పారిశుద్ధ్యం త్రాగునీటి సరఫరా విద్యుత్ లైట్లు ఏర్పాటుతోపాటు ఇంటి పన్నులు కులాయి పనులు సకాలంలో వసూలు చేసి పంచాయతీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ప్రతి ఒక్కరూ స్వచ్ఛ వింజమూరుకు సహకరించాలని కోరారు. తాను ఇక్కడ గతంలో 2015నుండి 2019 వరకు పనిచేసిన అనుభవం ఉందని పంచాయతీని అభివృద్ధి చేసుకునేందుకు ఉన్నత అధికారుల సూచనలు సలహాలు పాటిస్తూ పంచాయితీ పాలకవర్గంతో కలిసి పనిచేయడం జరుగుతుందన్నారు. పారిశుద్ధ్యం మెరుగునకు మురుగు కాలువలు పూడికతీత లు తీసి ప్రజలు చెత్తాచెదారాలను మురుగు కాలవల్లో వేయకుండా చూడడం జరుగుతుందన్నారు. అలాగే చెత్త నుండి సంపద కేంద్రంకు పట్టణంలో వచ్చిన వ్యర్థ పదార్థాలనుతరలించి సంపద సృష్టించే విధంగా చర్యలు చేపడతామన్నారు. పంచాయతీ ప్రజలు చెల్లించాల్సిన ఆస్తిపన్నులను నీటి కొళాయి పన్నులను సకాలంలో చెల్లించి పంచాయతీ అభివృద్ధికి సహకరించాలని ఆయన



కోరారు. అనంతరం బాధ్యతలు స్వీకరించిన రామారావును శాల్వాలు తో పూలమాలలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సృజన ఈవోపీఆర్డీ గోపి శ్రీనివాసులు రికార్డ్ అసిస్టెంట్ శ్రీనివాసులు పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


# జాయింట్ పట్టాదారులను సబ్ డివిజన్ రైతులుగా నమోదు



**జలదంకి, మేజర్‌న్యూస్ :** జలదంకి మండలంలో రీస్ సర్వే పూర్తయిన గ్రామాల్లో జాయిన్ పట్టాదారులుగా నమోదైన రైతుల భూములను ఉచితంగా సబ్ డివిజన్ చేస్తున్నట్లు అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ సర్వే ల్యాండ్ రికార్డ్స్ అధికారి నాగ శేఖర్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన జలదంకి తహసిల్దార్ కార్యాలయంలో మండల్ సర్వేర్ శోభన్ బాబు, తహసిల్దార్ ప్రమీళతో కలిసి మండలంలో రీ సర్వే జరిగిన గ్రామాలు ఆ గ్రామాల్లో జాయింట్ పట్టాదారులుగా ఉన్న రైతుల వివరాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జాయింట్ పట్టాదారులుగా నమోదైన రైతులకు ప్రభుత్వ సంక్షేమా పథకాలైన తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథకాలను పొందడంలో ఇబ్బందులను తొలగించేందుకు ప్రభుత్వం సబ్ డివిజన్ డ్రైవ్ చేపట్టినట్లు తెలిపారు. రెవెన్యూ విభాగం సబ్ డివిజన్ నమోదు కోసం నిర్ధారించిన 550రూపాయలు కు గాను 500 రూపాయలు మినహాయింపుతో కేవలం 50రూపాయలు గ్రామ సచివాలయంలో చెల్లించి జాయింట్ పట్టాదారులుగా భూములను సబ్ డివిజన్ చేస్తున్నట్లు తెలిపారు. ఈనెల 30 లోగా అర్హులైన రైతులు అవకాశం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో డిఐఓఎస్ శ్రీనివాసరావు, సర్వేయర్లు పాల్గొన్నారు.

# కళ్యాణ మహోత్సవంలో.. వేమిరెడ్డి దంపతులు

**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** నగరంలోని 13వ డివిజన్, మిట్టపాలెంలో వేంచేసియున్న శ్రీ శ్రీదేవి భూదేవి సమేత శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి, వేమిరెడ్డి ఉషాకిరణ్ దంపతులు పాల్గొన్నారు. స్వామి వారి బ్రహ్మోత్సవాలు గురువారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా శుక్రవారం స్వామివారి కల్యాణ మహోత్సవం కన్నుల పండువగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి, ఉషా కిరణ్ దంపతులకు స్థానికులు ఘన స్వాగతం పలికారు. అనంతరం దేవేరులకు ప్రత్యేక



పూజలు నిర్వహించారు. అర్చక స్వాములు స్వామి వారి తీర్థ ప్రసాద వినియోగాలను అందించి వేద ఆశీర్వచనం చేశారు. ఈ సందర్భంగా శ్రీ చెన్నకేశవ స్వామి వారి కృపా కటాక్షాలు గ్రామ ప్రజలపై ఉండాలని వేమిరెడ్డి దంపతులు ఆకాంక్షించారు. నేడు జరిగిన స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో తాము పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు.

# ఘనంగా రెవెన్యూ దినోత్సవం




**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం ఘనంగా రెవెన్యూ దినోత్సవం తహసిల్దార్ ఎస్ఎం హమీద్ నేతృత్వంలో నిర్వహించారు. ముందుగా తహసిల్దార్ హమీద్ రెవెన్యూ దినోత్సవం ఆవశ్యకతను ప్రజలకు వివరించారు. ప్రతి సంవత్సరం జూన్ 20వ తేదీన రెవెన్యూ దినోత్సవం నిర్వహించడం జరుగుతుందన్నారు. రెవెన్యూ దినోత్సవంలో ప్రజలతో మమేకమై రెవిన్యూ రికార్డుల ప్రదర్శన రెవెన్యూ సేవలపై అవగాహన కల్పించడం ముఖ్య ఉద్దేశం అన్నారు. రెవెన్యూ శాఖ ప్రజలకు అందిస్తున్న సేవలు భూ వ్యవహారాలు వివిధ ప్రయోజనాల కోసం అందించే ధృవీకరణ పత్రాలు నీటి పన్నుతో సహా పలు అంశాలపై ప్రజలకు వివరించారు. అనంతరం కేక్‌ని కట్ చేసి పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ అధికారులు వీఆర్వోలు వీఆర్ఏలు ప్రజలు పాల్గొన్నారు.

# మర్రిపాడులో రెవిన్యూ దినోత్సవ వేడుకలు

**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మర్రిపాడు మండల తాసిల్దార్ కార్యాలయం వద్ద శుక్రవారం రెవెన్యూ డే సందర్భంగా ఆ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. రెవిన్యూ డే వేడుకలకు ముఖ్యఅతిథిలుగా ఏఎంసీ చైర్మన్ ఆరికట్ల జనార్దన్ నాయుడు, మండల మాజీ టీడీపీ అధ్యక్షులు శాఖమూరి నారాయణ, రెవిన్యూ సిబ్బంది రిటైర్డ్ రెవిన్యూ సిబ్బంది, గ్రామ రెవిన్యూ సహాయకులు పాల్గొని వారి వారి అభిప్రాయాలను తెలియజేశారు. రెవెన్యూ వ్యవస్థ ప్రజలకు అందించే సేవల ప్రాముఖ్యత, భూమి రికార్డుల నిర్వహణ, పన్నుల వసూలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో రెవెన్యూ సిబ్బంది పాత్ర కీలకమని ఇన్‌చార్జ తహసిల్దార్ అనిల్ కుమార్ యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా రిటైర్డ్ రెవిన్యూ సిబ్బందిని మండల రెవిన్యూ సిబ్బందిని సన్మానించారు. మండల వ్యాప్తంగా ఉన్న భూ వివరాలను ప్రజలకు చేరవేసే విధంగా వారికి వారధిల సేవలు అందిస్తామని ప్రతిజ్ఞ చేశారు.

# టీబి నివారణకు చర్యలు



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** టీబి నివారణకు ప్రతి ఒక్కరు సహకారం కావాలని నెల్లూరు జిల్లా లెప్రసీ ఎయిడ్స్, టీబీ ఆఫీసర్ డాక్టర్ ఎస్‌కె ఖాదర్ వలీ, నారాయణ కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపల్ డాక్టర్ విశ్వకుమార్, పలమనాలజీ హెచ్ఓడి డాక్టర్ ప్రసన్న పూర్ణ తెలిపారు. శుక్రవారం నారాయణ మెడికల్ కాలేజీలో కోర్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నారాయణ కాలేజీ ప్రెజెంటివ్ ఎగ్జామినేషన్స్ టీబీ నోటిఫికేషనని, నారాయణ కాలేజీలో ఎన్‌టిఈపి ప్రోగ్రాం గురించి వివిధ రకాల అంశాల గురించి చర్చించారు. ప్రధానమంత్రి టిబి ముక్తభారత్ అభియాన్ కార్యక్రమం గురించి కూడా క్లుప్తంగా వివరించారు. ప్రతి ఒక్క డిపార్ట్మెంట్ సహకారం రాబోయే 3నెలల్లో టీబి ప్రోగ్రామ్ని 100శాతం అచీవ్ చేయాలని సమావేశంలో వివరించారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల హెచ్ఓడి, టీబీ నివారణ సిబ్బంది పాల్గొన్నారు.

## మానసిక ఉల్లాసానికి యోగ ముఖ్య సాధనం



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** మానసిక ఉల్లాసానికి శారీరక ఆరోగ్యానికి యోగా ముఖ్యసాధనము అవుతుందని శ్రీ సరస్వతి ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ పి.అంకిరెడ్డి తెలిపారు. శుక్రవారం స్థానిక పాఠశాలలో ప్రపంచ యోగా దినోత్సవంలో భాగంగా పాఠశాల విద్యార్థుల యోగాసనాలు అభ్యసింప చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యోగా వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయని శారీరకంగా మానసికంగా ఉల్లాసంగా ఉంటారని తెలిపారు. విద్యార్థులకు ముఖ్యంగా చాలా ఉపయోగంగా ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరూ యోగాసనాలు సూర్య నమస్కారాలు ప్రాణాయామం తప్పకుండా చేసినట్లయితే శారీరక రుగ్మతల నుండి బయటపడతారన్నారు. ప్రాచీన కాలంలో మహర్షులందరూ ధ్యానాన్ని ఆచరించి భగవత్ సాక్షాత్కారాన్ని పొందారున్నారు. అలాగే యోగా అనేది అందరికీ ఆచరించే విధంగా సులభంగా ఉండే సాధనమని ఆయన అన్నారు. భావన ప్రతి ఒక్కరూ ప్రతిరోజు కనీసం ఒక గంట సమయం అయినా యోగాకు వెచ్చించినట్లయితే అనేక ప్రయోజనాలు కలుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమాలను వెంకటరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులు ఉన్నారు.

# జన సునామీలో టీడీపీ కొట్టుకు పోవడం ఖాయం

## బూత్ కమిటీ అధ్యక్షులు యర్రగూటి చెంచురెడ్డి



**వరికుంటపాడు, మేజర్‌న్యూస్ :** మాజీ ముఖ్య మంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి బయటకు వస్తే ప్రజలు కదలి వలె ఉప్పొంగి తరలి వస్తున్నారని, జన సునామీలో టీడీపీ కొట్టుకుపోవడం ఖాయమని ఉదయగిరి నియోజకవర్గ బూత్ కమిటీ అధ్యక్షులు యర్రగూటి చెంచురెడ్డి హెచ్చరించారు. ఈ సందర్భంగా ఉదయగిరి నియోజకవర్గ బూత్ కమిటీ అధ్యక్షులు యర్రగూటి చెంచురెడ్డి మాట్లాడుతూ.. తప్పుడు కేసులు బనాయించడంలో చంద్రబాబు సర్కారు రాటు దేలిపోయింది. ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ఏడాది పాటు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పట్ల విష ప్రచారం చేయడానికే వెచ్చించారు. 143 హామీలు అమలు చేయకుండా ఏదో ఒక డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు. చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిపై మద్యం కేసు సభ్య సమాజం నవ్వుకుంటోంది. కూటమి ప్రభుత్వం కక్ష్య సాధింపు చర్యలపై ప్రజలు గమనిస్తున్నారు. చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అరెస్ట్‌ను తీవ్రంగా ఖండిస్తున్నాం కనీసం కేసుకు సంబంధించిన ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా, ఏ కేసులో అరెస్టు చేస్తున్నారో కూడా చెప్పకుండా వ్యవస్థలను అడ్డం పెట్టుకుని కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారు. మీ పాలనలో ఒక్క మంచిపని కూడా చేయకుండా నిరక్ష్యం చేస్తూ, మాయ మాటలతో నిరంతరం 16 ఏళ్ళు సీఎంగా పనిచేసిన వ్యక్తి ప్రత్యర్థి పార్టీ నాయకులపై కక్ష్య సాధింపు చర్యలకు పాల్పడుతున్నారు. వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులను, సోషల్ మీడియా కార్యకర్తలను తప్పుడు కేసులతో వేధిస్తున్నారు. రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తున్న ఈ ప్రజా వ్యతిరేక ప్రభుత్వం అతి త్వరలో ప్రజాగ్రహానికి ఆహుతి కాక తప్పదు' అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు.

# బదిలీపై వెళ్తున్న పశువైద్యాధికారికి సత్కారం



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన ఏఎస్ పేటలోని పశువైద్యశాలలో పశు వైద్యాధికారిగా విధులు నిర్వహించి బదిలీల్లో భాగంగా బాపట్ల జిల్లాకి వెళ్తున్న షేక్ తహ అన్సారికి అలాగే ఇన్‌చార్జ్ పశువైద్యాధికారిగా, బాధ్యతలు స్వీకరించిన ఐ.ప్రభాకర్‌కి శుక్రవారం టిడిపి నాయకులు, షేక్ జిలాని బాష, మాజీ ఎంపీటీసీ షేక్ షబ్బీర్, మధుసూదన్ నాయుడు, కార్యాలయ సిబ్బంది, ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తహ అన్సారి మాట్లాడుతూ.. బాధ్యతలు చేపట్టిన నాటి నుండి నేటి వరకు తోటి సిబ్బంది ప్రజలు, తనకు సహాయ సహకారాలు అందజేశారని, అది ఎన్నటికీ మరిచిపోలేనని ఆయన అన్నారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ.. తహ అన్సారి, విధుల్లో చేరిన నాటి నుండి నేటి వరకు అందరితో కలిసి మెలిసి ఉంటూ ఆయన మంచి సేవలు అందించాలని అందించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిద్దన కొండూరు పశువైద్యాధికారి ఆర్.వీర హరిన్, చాకలకొండ పశువు అధికారి కోటేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

# వికసిత్ భారత్ పై అవగాహన కార్యక్రమం

## చినమాచనూరులో కరపత్రాలు పంపిణీ



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** భారతదేశాన్ని వికసిత్ భారత్‌గా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గత 11 సంవత్సరాలుగా అహర్నిశలు సేవలందిస్తూ, అమృత కాలంలో సేవా దృక్పథంతో పేదల సంక్షేమం, సుపరిపాలన, అభివృద్ధి లక్ష్యాలతో అనేక ప్రజాకల్యాణ పథకాలను అమలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో వికసిత్ భారత్ 2047కు ప్రజల్లో అవగాహన పెంచే కార్యక్రమంగా మర్రిపాడు మండలంలోని చిన్న మాచనూరు గ్రామ పంచాయతీలో శుక్రవారం బీజేపీ మర్రిపాడు మండల అధ్యక్షుడు బోగాల మురళి రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో మోదీ నాయకత్వంలో దేశం ముందుకు సాగుతున్న అభివృద్ధి ప్రస్థానం గురించి గ్రామస్తులకు వివరించడంతోపాటు వికసిత్ భారత్‌కు ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ, కరపత్రాలను పంపిణీ చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను గ్రామ గ్రామానికీ చేరవేసే ఉద్దేశంతో ఈ కార్యక్రమం కొనసాగించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కంది మల్లికార్జునరెడ్డి మాట్లాడుతూ దేశ అభివృద్ధి దిశగా జరుగుతున్న మార్పుల గురించి గ్రామ ప్రజలకు తెలియజేశారు. బీజేపీ మండల అధ్యక్షుడు బోగాల మురళి రెడ్డి, బీజేఎం పార్టీ జిల్లా కార్యదర్శి తిరుపతి నాయుడు, బీజేపీ మండల నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు కలిసి ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.



# నారా భువనేశ్వరికి కిలారి జన్మదిన శుభాకాంక్షలు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి, ఎన్టీఆర్ ట్రస్ట్ చైర్మన్ నారా భువనేశ్వరికి ఆత్మకూరు నియోజకవర్గ తెలుగుదేశం నాయకుడు కిలారి సుబ్రహ్మణ్యం నాయుడు జన్మదినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం ఆయన అమరావతిలో భువనేశ్వరిని శాలువా, పుష్పగుచ్ఛమ్ తో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నిండు నూరేళ్ల ఇలాంటి జన్మదినోత్సవాలు జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఆయురారోగ్యాలతో, అష్టయిశ్వర్యాలతో విలశిల్లాలని ఆయన కోరుకున్నారు.

# మండల ఎస్టీ సెల్ అధ్యక్షురాలిగా భవాని



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు మండల తెలుగుదేశం ఎస్టీసెల్ మహిళ అధ్యక్షురాలిగా ఏకశిరి భవాని జనరల్ సెక్రటరీగా అల్లూరి సుజాత గురువారం సాయంత్రం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన మండల కమిటీ ఎన్నికలలో ఎస్టీ విభాగం నుండి వారి వారి పేర్లు కమిటీ దృష్టికి వచ్చింది కానీ ఎవరూ అభ్యంతరం చేయకపోవడంతో వారు ఏకగ్రీవంగా నియమించబడినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. మండల పార్టీ పరిశీలకులు ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆధ్వర్యంలో జరిగిన కమిటీ ఎన్నికలలో ఏకగ్రీవం జరిగిన వారి పేర్లు పార్టీ అధిష్ఠానంకు పంపించి తుది జాబితాను త్వరలో ప్రకటించనున్నట్లు ఆయన తెలిపారు.

# రోడ్డు నిర్మాణాన్ని పరిశీలించిన కమిషనర్



**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ ప్రధాన మార్గంగా ఉన్న పొదలకూరు రోడ్డులో నూతనంగా వేసిన తారు రోడ్డు నిర్మాణాన్ని టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులతో కలిసి కమిషనర్ వైఓ నందన్ శుక్రవారం పరిశీలించారు. నిర్దేశించిన ప్రమాణాలకు, కొలతలకు అనుగుణంగా నిర్మాణ పనులు జరిగాయా అని కమిషనర్ ప్రత్యక్షంగా విచారించారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ టౌన్ ప్లానింగ్ అసిస్టెంట్ సిటీ ప్లానర్ వేణు, టౌన్ ప్లానింగ్ సిబ్బంది ఉన్నారు.

# మర్డర్ కేసులో ఇద్దరు ముద్దాయిలు అరెస్ట్




**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** నవబుపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని శ్రీనివాస్ నగర్‌లో గత మంగళవారం జరిగిన హత్య కేసులో ముద్దాయిలు ఇద్దరిని గురువారం బర్మా సాల్ గుంట వద్ద అరెస్ట్ చేసినట్టు నవాబు పేట సీఐ జి.వేణుగోపాల్ రెడ్డి శుక్రవారం విలేకరుల సమావేశంలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన జైహింద్ సహాని (40)సొంత గ్రామానికి చెందిన పరదేశి (23), రాంకేష్ (19) ముగ్గురు నెల్లూరు శ్రీనివాస్ నగర్‌లో ఇల్లు అద్దెకి తీసుకుని ఫుడ్ పాలిష్ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నట్లు ఈక్రమంలో మంగళవారం రాత్రి ముద్దాయిలు ఇద్దరు కలిసి జైహింద్‌ని నాప రాయితో తలపై కొట్టి హత్య చేసి పారిపోయారని వచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేశారని, అదేవిధంగా ముద్దాయి ఇద్దరు పరాయి రాష్ట్రానికి చెందిన వారు కాబట్టి వారు పారిపోకుండా ఎలాగైనా కేసులు చేదించాలనే కృతనిశ్చయంతో ఎస్పీ జి.కృష్ణకాంత్ ఆదేశాల మేరకు నగర డిఎస్పీ సింధుప్రియ సూచనలతో తమ సిబ్బంది సహాయంతో దర్యాప్తు జరిపి గురువారం బర్మాషెల్ గుంట వద్ద ముద్దాయిలను పట్టుకొని విచారించగా ఒకే రాష్ట్రం వారైనందున ముగ్గురం కలిసి ఒకే రూమ్లో ఉంటున్నట్లు మృతుడు ముద్దాయిలు ఇద్దరిపై పెత్తనం చెలాయిస్తూ ఇబ్బంది పెడుతున్నందున వేరే దారి లేక తాము ఈ హత్య చేసి పారిపోయినట్లు ముద్దాయిలు ఇద్దరు నేరం అంగీకరించగా ముద్దా యిలను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలిస్తున్నట్లుగా సీఐ వివరించారు. కేసు చేదించడంలో ప్రతిభ కనబరిచిన నవ పేట సిఐ వేణుగోపాల్ రెడ్డి, ఎస్సై ఎస్ఏ రహిమాన్, వారి సిబ్బందిని జిల్లా ఎస్పీ, డిఎస్పి ప్రత్యేకంగా అభినందించారు.

# నెలాఖరులోపు పెండింగ్ వర్క్ ఆర్డర్స్ పూర్తి చేయాలి

**● పెండింగ్ వర్క్ ఆర్డర్లను పూర్తి చేసే విషయంలో అసిస్టెంట్ ఇంజనీర్లు నిర్లక్ష్యం వీడాలి ● వర్క్ ఆర్డర్స్ పూర్తి చేయడంలో జాప్యం వహిస్తే జీతాల నుంచి రికవరీ ● విద్యుత్శాఖ సూపరిండెంటింగ్ ఇంజనీరు వి.విజయన్**





**నెల్లూరు/వేదాయపాళెం, మేజర్‌న్యూస్ :** ఏపీ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ నెల్లూరు జిల్లాలోని ఆయా డివిజన్ల పరిధిలో 2022-23 ఆర్థిక సంవత్సరానికి సంబందించిన పెండింగ్ వర్క్ ఆర్డర్ను ఈనెలాఖరు లోపు పూర్తి చేయాలని, వర్క్ ఆర్డర్స్ పూర్తి చేయడంలో జాప్యం వహిస్తే సంబందిత అధికారుల జులై నెల జీతాల నుంచిరికవరీ చేయడం జరుగుతుందని విద్యుత్ శాఖ సూపరిండెంటింగ్ ఇంజనీరు వి.విజయన్ హెచ్చరించారు. శుక్రవారం స్థానిక విద్యుత్ భవన్ స్కాడా సమావేశ మందిరంలో సూపరిం డెంటింగ్ ఇంజనీరు వి.విజయన్ అధ్యక్షతన నెల్లూరు టౌన్, రూరల్, కోవూరు, కావలి, ఆత్మకూరు డివిజన్లకు చెందిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు జూనియర్ అకౌంట్ ఆఫీసర్లతో పెండింగ్ వర్క్ ఆర్డర్స్‌పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా సూపరిండెంటింగ్ ఇంజనీరు వి.విజయన్ మాట్లాడుతూ.. ఏపీ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ నెల్లూరు జిల్లాలోని నెల్లూరు టౌన్, రూరల్, కోవూరు, కావలి, ఆత్మకూరు తదితర 5 విద్యుత్ ఆపరేషన్ డివిజన్ల పరిధిలో 2022-23 ఆర్థిక సంవత్సరానికి సంబందించిన పెండింగ్ వర్క్ ఆర్డర్ను నిర్దేశిత గడువు కాలపరిమితి నెలాఖరులోపు యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదెశించారు. 2022-23 ఆర్థిక సంవత్సరానికి సంబందించి అత్యధికంగా ఆత్మకూరు డివిజన్లో 398, అలాగే నెల్లూరు రూరల్ డివిజన్లో 147, కొవూరు డివిజన్లో 134, కావలి డివిజన్లో 89, నెల్లూరు టౌన్ డివిజన్కు సంబందించి 14 చొప్పున నెల్లూరు సర్కిల్ పరిధిలో మొత్తం కలిపి 782 వర్క్ ఆర్డర్స్ పెండింగ్లో ఉన్నాయని, వీటి విలువ రూ.13కోట్లు మేర ఉంటుందని తెలిపారు. నెల్లూరు టౌన్, రూరల్, కోవూరు, కావలి, ఆత్మకూరు డివిజన్ల పరిధిలోని అసిస్టెంట్ ఇంజనీర్లు 2022-23 ఆర్థిక సంవత్సరానికి సంబందించిన పెండింగ్ వర్క్ ఆర్డర్స్‌ను పూర్తి చేసే విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని. ఇది మంచి పద్ధతికాదని హెచ్చరించారు. ఈసమావేశంలో సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ పి.మురళి, సూర్యఘర్ నొడల్ ఆఫీసర్ శేషాద్రి బాలచంద్ర, నెల్లూరు టౌన్, రూరల్, కోవూరు, కావలి, ఆత్మకూరు డివిజన్లకు చెందిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు మన్నేపల్లి శ్రీధర్, ఆడేపూడి సోమశేఖర్‌రెడ్డి, రమేష్ చౌదరి, బెనర్జీ, ఎం.భానునాయక్, ఏవో విజిత, అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసరు జూనియర్ అకౌంట్స్ ఆ ఫీసర్లు పాల్గొన్నారు.

# ఇచ్చిన హామీలు అమలు చేస్తూ గ్రామాలకు వెళ్తున్నాం

**సమన్వయకర్త సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి**



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** ఎన్నికల్లో వచ్చిన హామీలు అమలు చేస్తూ గ్రామాలకు వెళ్తున్నామని అధికార పార్టీ సమన్వయకర్త సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం సాయంత్రం మామిడిపూడి గ్రామంలో ఆయన పర్యటించారు. ఆయనతోపాటు సోమిరెడ్డి శృతి రెడ్డి హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా నూతన కార్యవర్గంగా ఎన్నికైన అధ్యక్షులు నీలం మల్లికార్జున యాదవ్, ప్రధాన కార్యదర్శి మాచిరెడ్డి శ్రీధర్ రెడ్డిలను సోమిరెడ్డి ఘనంగా సన్మానించారు. పార్టీ నాయకులు రామ్మోహన్ రెడ్డి, విష్ణువర్ధన్ రావు, రమేష్ కుమార్, దీనయ్య, షేక్ అలిముత్తు, సుబ్బారావు, పార్టీ కార్యకర్తలు హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామంలో సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం సోమిరెడ్డి మీడియాతో మాట్లాడారు. నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ పటిష్టంగా ఉందన్నారు. ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సహకారంతో ప్రజలకు మేలు చేస్తున్నామని సమన్వయకర్త పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూరులో ఘనంగా రెవెన్యూ డే వేడుకలు




**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో రెవెన్యూ డే కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ తహసిల్దారు పెంచలయ్య, రిటైర్డ్ విఆర్ఓ శేషగిరిరావులను ఆర్డీవో భూమిరెడ్డి పావని, తహసిల్దార్ పి.పద్మజా కుమారిలు శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అందరి చేత ప్రతిజ్ఞ చేయించారు, అనంతరం కేకు కట్ చేసి అందరూ సంతోషాలు పంచుకోవడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆర్డిఓ పావని మాట్లాడుతూ.. రెవెన్యూడేను ఉద్యోగులు స్ఫూర్తిగా భావించాలని కోరారు. ప్రతి ఒక్క ఉద్యోగి విపత్కర సమయాలలో ప్రజలు ఇబ్బందులు పడకుండా తమ వంతు కృషి చేయాలని, ప్రతి ఒక్క ఉద్యోగి తమ దగ్గరకు వచ్చిన వారిని గౌరవంగా చూసి వారి పనిని వెంటనే చేయాలని, సమస్యలు పరిష్కరించవలసిందిగా అందరికీ తెలియజేశారు. కార్యక్రమంలో ఆత్మకూరు తహసిల్దారు డిటి శాంతి స్వరూప్, రాజనారా యణ, ఆర్ఐ కొండయ్య, వీఆర్వోలు వీఆర్ఏలు ఆర్డీవో, తహసిల్దార్ ఆఫీసు సిబ్బంది పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతిఒక్కరికి ఓటు హక్కు కల్పించాలి




**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** నియోజకవర్గంలో అర్హులైన ప్రతిఒక్కరికి ఓటు హక్కు కల్పించాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారి మురళి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక తహసీల్దారు కార్యాలయంలో నియోజకవర్గంలోని ఎనిమిది మండలాల తహసిల్దార్లు, ఆపరేటర్లు. రాజకీయ నాయకులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఓటర్ల చేర్పులు, మార్పులతోపాటు చనిపోయిన వారి ఓట్లను తొలగించి స్వచ్ఛమైన ఓటర్ల జాబితాను సిద్ధం చేయాలన్నారు. సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఆర్వో రాంమోహన్, పలు మండలాల తహసీల్దారులు, రాజకీయ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 150 కేంద్రాలలో యోగా దినోత్సవం : ఎంపీడీఓ



**రాపూరు, మేజర్‌న్యూస్ :** మండలంలో 21 గ్రామ పంచాయతీలలో 150 యోగా కేంద్రాలను గుర్తించినట్లు ఎంపిడిఓ భవానీ తెలిపారు. ప్రతి గ్రామ పంచాయతీలో సచివాలయ సిబ్బంది తోపాటు సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, జెడ్పీటీసీలు ఇతర ప్రజా ప్రతినిధులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆమె కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం మన అందరి భాగస్వామ్యంతో పూర్తి చేయాలని కోరారు. ఉదయం 6 నుంచి 8 గంటల వరకు జరుగుతుందని తెలిపారు.

## విశ్రాంత ఉద్యోగులకు సన్మానం



**తాడేపల్లి గూడూరు, మేజర్‌న్యూస్ :** రెవెన్యూ దినోత్సవం సందర్భంగా శుక్రవారం తోటపల్లి గూడూరు తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ బూదూరు పద్మావతి ఆధ్వర్యంలో రెవిన్యూ దినోత్సవ ప్రాధాన్యతను వివరిస్తూ ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. విశ్రాంత రెవిన్యూ అధికారి తోటపల్లి హరినాథ్ బాబును శాలువాతో సత్కరించారు. ఎవరైనా అర్జీదారుడు వచ్చినప్పుడు అతనితో ఎలా మెలగాలో కూలంకషంగా వివరించారు. రెవిన్యూ దినోత్సవ ప్రాధాన్యతను తెలియజేశారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ శివయ్య రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## ఏఎస్ పేటలో ఘనంగా రెవిన్యూ డే వేడుకలు




**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన ఏఎస్ పేటలోని తహసిల్దార్ కార్యాలయం వద్ద రెవెన్యూ డే వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు తహసిల్దార్ కే.అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిటి వెంకటేశ్వర్లు ఆర్ఐ మస్తాన్వలి వీఆర్వోలు వీఆర్ఏలు రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# అనుమతుల ప్రకారమే భవన నిర్మాణాలు జరిగేలా పర్యవేక్షించండి

**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగర పాలక సంస్థ పట్టణ ప్రణాళిక విభాగం అనుమతుల మేరకు మాత్రమే నగరవ్యాప్తంగా భవనాల నిర్మాణాలు జరిగేలా ప్రతి ఒక్క వార్డు సచివాలయ ప్లానింగ్ అండ్ రెగ్యులైజేషన్ కార్యదర్శి పర్యవేక్షించాలని కమిషనర్ వై.ఓ నందన్ ఆదేశించారు. వారాంతపు సమీక్షలో భాగంగా టౌన్ ప్లానింగ్ సిబ్బందితో నగర పాలక సంస్థ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. సచివాలయ పరిధిలో నూతన భవన నిర్మాణాలు జరిగేందుకు ప్లానింగ్ కార్యదర్శులు పూర్తిస్థాయిలో సహకరించాలని, క్షేత్రస్థాయిలో ప్రతిరోజు పర్యటించి నిర్మాణాల పురోగతిని పరిశీలించాలని సూచించారు. అనుమతులకు విరుద్ధంగా నగరంలో నిర్మించిన అన్ని భవనాలకు చార్జిషీట్లు దాఖలు చేయాలని ఆదేశించారు. చార్జిషీట్లలో అన్ని వివరాలను సమగ్రంగా పొందుపరిచి, దాఖలా అనంతరం తీసుకోవాల్సిన చర్యలను వేగవంతం చేయాలని సూచించారు. సచివాలయం పరిధిలోని అనధికార లేఔట్లను నిర్మాణ స్థాయిలోనే గుర్తించి, అనుమతులు లేని వాటిని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ప్లానింగ్ కార్యదర్శులు డీపీఎంఎస్ లాగిన్లలో ఉన్న తమ అప్లికేషన్లను 24 గంటల్లో స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అందుకున్న సమస్యలకు కూడా నిర్దేశించిన సమయంలోపు పరిష్కారాలు అందించాలని కమిషనర్ ఆదేశించారు. సచివాలయం పరిధిలోని అనధికార లేఅవుట్ల క్రయవిక్రయాలపై చర్యలు తీసుకునేందుకు సంబంధిత సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో వివరాలను తెలియజేయాలని కమిషనర్ సూచించారు. నగరవ్యాప్తంగా పోస్టర్లు, ఫ్లెక్సీలు లేకుండా పర్యవేక్షించాలని, అనుమతులు లేని ప్రచార సామాగ్రిని వెంటనే తొలగించాలని కమిషనర్



ఆదేశించారు. షాపులు దుకాణాలకు సంబంధించిన అడ్వర్టైజ్మెంట్ బోర్డుల కు పన్నులు విధించాలని కమిషనర్ ఆదేశించారు. నగరంలో నెల్లూరు నగర పాలక సంస్థ పట్టణ ప్రణాళిక విభాగం వారి అనుమతుల ప్రకారమే భవనముల నిర్మాణం జరిగే విధంగా చర్యలు చేపట్టాలని, నిర్మాణాలను పిల్లర్ల స్టేజిలోని గుర్తించి అనుమతుల ప్రకారం నిర్మించని సందర్భంలో వెంటనే నిర్మాణ పనులను నిలుపుదల చేయవలసినదిగా ఆదేశించారు. నిర్మాణంలో ఉన్న భవనానికి సంబంధించి పట్టణ ప్రణాళిక విభాగం వారు మంజూరు చేసిన అనుమతులను నిర్మాణ ప్రదేశంలో కనిపించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రధాన డ్రైన్ కాలువలపై ఎలాంటి ర్యాంపులు, మెట్లు తదితర నిర్మాణాలు జరగకుండా పర్యవేక్షించాలని, డ్రైను కాలువల పూడికతీత పనులకు అటువంటి నిర్మాణాలు అడ్డంకిగా మారకుండా పర్యవేక్షించాలని సూచించారు. ఈ సమావేశంలో సిటీ ప్లానర్ హిమబిందు, అసిస్టెంట్ సిటీ ప్లానర్ వేణు, టౌన్ ప్లానింగ్ సిబ్బంది, వార్డు సచివాలయ ప్లానింగ్ కార్యదర్శులు పాల్గొన్నారు.


సూర్య

విలేకర్లు కావలెను

తెలుగు పత్రిక రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న నేటి దినపత్రిక సూర్య నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను.

కావలసిన సెంటర్లు

నెల్లూరు జిల్లాలోని సంగం, కొడవలూరు, మనుబోలు, అల్లూరు, దగదర్తి, కొండాపురం, కలిగిరి, కలవాయి, అనంతసాగరం, ఇందుకూరుపేట, కోవూరు, నెల్లూరు పట్టణంలోని దర్గామిట్ట, స్టోన్ హౌస్‌పేట, బాలాజి నగర్‌లలో విలేకర్లు కావలెను

మీ పూర్తి బయోడేటాతో వారంలోపు క్రింది చిరునామాలో సంప్రదించగలరు.

నేటి దినపత్రిక సూర్య కార్యాలయం
మిలటరీ కాలనీ, రోడ్ నెం.1,ఎల్ఐసి & సిఐడి ఆఫీసు ఎదురుగా,
కొండాయపాలెం గేట్ సెంటర్, నెల్లూరు

9000118811, 9000483583


# యోగా దినోత్సవ గోడప్రతుల ఆవిష్కరణ



**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** విక్రమసింహపురి విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో 'యోగంధ్ర-2025' కార్యక్రమానికి సంబంధించి గోడప్రతులను ఉపకులపతి ఆచార్య అల్లం శ్రీనివాసరావు శుక్రవారం సాయంత్రం విశ్వవిద్యాలయ ఆవరణలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'యోగ సాధనవల్ల శరీరం బలంగా, మనసు ప్రశాంతంగా మారుతుంది. యోగా ద్వారా నిత్య జీవితాన్ని ఆరోగ్యంగా మార్చుకోవచ్చు. యువత యోగాన్ని నిత్యచర్యగా అనుసరించడం అత్యంత అవసరం. విశ్వవిద్యాలయం ఎల్లప్పుడూ సంప్రదాయ విలువలు, ఆరోగ్య సంస్కృతిని ప్రోత్సహించడంలో ముందుంటుంది,' అన్నారు. అనంతరం రిజిస్ట్రార్ డాక్టర్ కె.సునీత మాట్లాడుతూ.. 'యోగ సాధన ఒత్తిడిని తగ్గించి ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుంది. ఇది శారీరక, మానసిక ఆరోగ్యానికి బలమైన ఆధారంగా నిలుస్తుంది. ఈ తరహా కార్యక్రమాలు విద్యార్థుల్లో ఆరోగ్యపరమైన చైతన్యం కలిగించడంలో కీలకంగా ఉంటాయి' అన్నారు. ఈ కార్యక్రమాన్ని విశ్వవిద్యాలయ ఎన్ఎస్ఎస్ సెల్, నయాగో ఎడ్యుకేషనల్ ట్రస్ట్ సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి. జూన్ 21, 2025 ఉదయం 6:30 గంటలకు ఎస్‌పిఎస్ఆర్ భవన సమీపంలో "యోగ ఫర్ వన్ ఎర్త్, వన్ హెల్త్' నినాదంతో మాస్ యోగా కార్యక్రమ నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఆచార్య సిహెచ్. విజయ, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త డా. ఉదయశంకర్ అల్లం, స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి డా. సిహెచ్. వెంకట్రాయులు, డిప్యూటీ రిజిస్ట్రార్ సీఎస్ సాయిప్రసాద్ రెడ్డి, సహాయ రిజిస్ట్రార్ డా. సుజయ్‌కుమార్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డా. బి.వి. సుబ్బారెడ్డి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా రంగనాథుని జ్యేష్టాభిషేకం



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరంలోని రంగనాయకులపేట శ్రీ తల్పగిరి రంగనాథ స్వామి వారి దేవస్థానం నందు శుక్రవారం ఉదయం 9 గంటలకు మిధున మాసం రేవతి నక్షత్రం సందర్భంగా శ్రీదేవి భూదేవి సమేతంగా శ్రీ రంగనాథ స్వామి వారికి తేనెతో విశేషంగా తిరుమంజనం జరిగింది. సాయంత్రం 5.30 గంటలకు శ్రీదేవి భూదేవి సమేతంగా శ్రీ రంగనాథ స్వామి వారికి గోపురోత్సవం జరిగినది. ఈ కార్యక్రమంకు ఉభయకర్తలుగా సోమిశెట్టి గురుప్రసాద్, రాజేశ్వరి, కృష్ణ చరిత మానస ప్రచార మండలి, నెల్లూరు వారు వ్యవహరించారు. ఈ కార్యక్రమంకు ఆలయ ఈఓ ఆళ్ళ శ్రీనివాస రెడ్డి, దేవస్థాన అర్చకులు, సిబ్బంది పాల్గొనడం జరిగిందని ఆలయ అధికారులు తెలిపారు.

## వైభవంగా సీతారాముల ఉత్సవాలు



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని సున్నవారిచింతల గ్రామంలో శుక్రవారం సీతారాముల ఉత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా అర్చకులు స్వామివార్లకు గణపతి పూజ, పుణ్యాహవచనం, కలశస్థాపన, నవగ్రహ మండపారాధన, పంచామృతాభిషేకాలు, అలంకరణలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివార్లను ప్రత్యేకంగా అలంకరించిన వాహనంలో కొలువుదీర్చి గ్రామపురవీధుల్లో గ్రామోత్సవం చేపట్టారు. స్వామివారి వాహనం వెంట భక్తులు వారుకడవతో నీరుపోసి కాయాకర్పూరం అందజేసి మొక్కులు తీర్చుకున్నారు.

## పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ప్రతిఒక్కరు వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటిస్తూ కీటక జనిత వ్యాధులకు దూరంగా ఉండాలని మలేరియా సబ్ యూనిట్ అధికారి షేక్ గాజుల నౌషాద్ బాబు పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని బీసీ కాలనీ పాఠశాల విద్యార్థులకు మలేరియా నివారణ మాసోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇంటి పరిసరాల్లో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలన్నారు. దోమలు కుట్టకుండా, పుట్టకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి శుక్రవారం డ్రైడే కార్య క్రమాన్ని పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు సూర్యహాన్ ఆరోగ్య పర్యవేక్షకులు చెన్నయ్య, వైద్యఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ : కంచి పరమేశ్వర రెడ్డి

**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మర్రిపాడు మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివేటటువంటి విద్యార్థులకు శుక్రవారం నోటు పుస్తకాల పంపిణీ కార్యక్రమం జరిగింది. మండలంలోని ఒకటి నుంచి ఐదవ తరగతి వరకు చదివే 89 పాఠశాలల విద్యార్థులకు శ్రీ సాంబశివ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ నిత్యాన్నదాత కంచి పరమేశ్వర్ రెడ్డి దాతృత్వంతో షుమారు నాలుగు లక్షల విలువైన నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖాధికారి ధనలక్ష్మి మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నోటు పుస్తకాలను పంపిణీ చేయడం అభినందనీయమని అన్నారు. విద్యాభివృద్ధికి వారు చేస్తున్న వారి సేవలను ఘనంగా కొనియాడారు. నిత్యాన్నదాత కంచి పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ విద్యాభివృద్ధి ద్వారానే మంచి సమాజాన్ని నిర్మించగలమనీ, ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి అందరూ కృషి చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ విద్యా సంవత్సరంలో పదవ తరగతిలో ఉత్తమ ప్రతిభ ప్రతిభ కనపరిచిన మండలంలోని అన్ని పాఠశాలల విద్యార్థులకు ప్రోత్సాహక నగదు బహుమతులు అందజేస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ అభివృద్ధి అధికారి రమణయ్య, మండల తహసిల్దార్ అనిల్ కుమార్ యాదవ్, మండల అభివృద్ధి అధికారి నాగేశ్వర ప్రసాద్, నెల్లూరు జిల్లా ప్రధానోపాధ్యాయుల సంఘం అధ్యక్షులు సోమవరపు భాస్కర్ రెడ్డి, చుంచులూరు, చిలకపాడు ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు విజయభాస్కర్, మారుతి కుమార్,



విశ్రాంత మండల విద్యాశాఖాధికారి జొన్నా సత్యనారాయణ,ఆత్మకూరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కుడుముల సుధాకర్ రెడ్డి, తెలుగు భారతి సేవా సమితి ప్రతినిధులు శేషారెడ్డి, యానాది రెడ్డి, నరసింహారెడ్డి, గోవింద రెడ్డి, వెంకటరెడ్డి,ప్రసాద్ రెడ్డి, వెంకటేశ్వర్లు, వెలిశెట్టి నారాయణరావు, రవీంద్ర కుమార్, మహేశ్వర రెడ్డి, సురేంద్ర రెడ్డి విజయభాస్కర్‌రెడ్డి, రవీంద్ర రెడ్డి, రాజేంద్ర కుమార్, మండలంలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.